పెన్ పవర్
MARKAPURAM మార్కాపురం
మార్కాపురం - ప్రకాశం




# కందుకూరు ఆర్టీసీ సేవలు అధమం

## ప్రయాణికుల నిర్వేదం

*ప్రతిరోజు ఒంగోలుకు తిరగవలసిన 21 పల్లె వెలుగు ట్రిప్పులు బంద్*

*కందుకూరు డిపో బస్‌లు నాలుగింటిని ఒంగోలు డిపోకు అప్పగింత*

*ఫిట్నెస్ లేని బస్సులు సైతం వినియోగంలోనే ఉండడం శోచనీయం*

**కందుకూరు పెన్ పవర్ మార్చి 21:**

కందుకూరు ఆర్టీసీ సేవలు అధమంగా ఉన్నాయని, ఉన్న బస్సులు ఇతర డిపోలకు తరలించడం వల్ల ప్రయాణికుల సంఖ్యకు తగ్గట్టు బస్సులు అందుబాటులో లేకుండా పోతున్నాయని, 6. బస్సులు ఫిట్నెస్ రహితంగా ఉన్నాయని, ప్రయాణికులు వాపోతున్నారు. జిల్లా హెడ్ క్వార్టర్ ఒంగోలుకు ప్రతి రోజు 6. నాన్ స్టాప్ బస్సులు తిరుగుతుండగా, టూ స్టార్ ఒకే ఒక సర్వీస్ ఉండడం ఆర్టీసీ అధమ సేవలకు అద్దం పడుతుందని ప్రయాణికులు విమర్శిస్తున్నారు.

పరిస్థితి ఇలా ఉంటే ,ఒంగోలు పల్లె వెలుగుకు సంబంధించి ప్రతిరోజు తిరగాల్సిన 21 ట్రిప్పులు బంద్ అయినాయని, దీనివల్ల ఆర్టీసీ ఆదాయానికి ప్రభలంగా గండిపడుతోందని వారు అంటున్నారు. దీంతోపాటు 7 -10.గంటల నెల్లూరు సర్వీసు, 6-50 కావలి సర్వీసు, 5.00 గంటల ఒంగోలు సర్వీసు, 4:45 కావలి సర్వీసులు పూర్తిగా నిలుపుదల చేసి, ఈ బస్ లు ఒంగోలు డిపో కు అప్పజెప్పారని, ఇది అత్యంత బాధాకరమైన విషయమని, దీనివల్ల కందుకూరు ఆర్టీసీ డిపో పూర్తిస్థాయిలో సేవలు అందించడంలో విఫలమైందని, ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్న స్థాయి లో బస్ సర్వీస్ ల సంఖ్య ఇతోధికంగా పెంచాల్సింది పోయి, ఉన్న సర్వీసులను పక్క డిపోలకు అప్పనంగా అప్పజెప్పడం ఏమిటని ప్రయాణికులు విమర్శిస్తున్నారు. కందుకూరు-విశాఖపట్నం సర్వీస్ రద్దు చేశారని, బెంగళూరు సర్వీస్ లింక పెంచాల్సి ఉందని, హైదరాబాద్ సర్వీస్లు కూడా తగినన్ని లేవని ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగ సంఘాల బాధ్యులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు దృష్టి సారించి, కందుకూరు డిపో నుండి ప్రతిరోజు తిరగవలసిన పల్లె వెలుగు సర్వీసుల 21 ట్రిప్పులను యధావిధిగా కొనసాగించాలని, ఒంగోలు తరలించిన 4 బస్సులను తిరిగి రప్పించాలని, 2స్టార్ బస్సుల సంఖ్యను అదనంగా పెంచాలని వారు కోరుతున్నారు. పల్లె వెలుగు బస్సులు కేవలం పల్లెలలోనే ప్రయాణించాలనే, ఆర్టీసీ ఉన్నతాధికారుల వితండవాదం సబబు కాదని, ఈ వాదనతోటే ఒంగోలుకి ప్రతిరోజు తిరగవలసిన 21 ట్రిప్పులు ఆపడం జరిగిందని, దీనివల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వారు అంటున్నారు. బస్సు చక్రం ప్రజాప్రగతికి చిహ్నం అనే ఆర్టీసీ స్లోగన్.. ప్రస్తుతం కందుకూరులో ఆర్టీసీ బస్సు చక్రం ప్రజా ప్రగతికి ప్రతిబంధకం అన్న చందంగా పరిణమించిందని, ప్రయాణికులు ,ప్రజా సంఘాలు ఎద్దేవా చేస్తున్నారు.

# రంజాన్ ఈద్ ముబారక్

*-రంజాన్ ప్రార్థనల్లో ఇంటూరి నాగేశ్వరరావు*





**కందుకూరు పెన్ పవర్ మార్చి 21**

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా కందుకూరు పట్టణంలోని కోటకట్ట వీధిలో ఈద్గావద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరు కాగా, ముస్లిం సోదరులు ఆయనను ఆప్యాయంగా ఈద్గా వద్దకు ఆహ్వానించారు. నాగేశ్వరరావు వారందరితో కలిసి దువా చేశారు. దువా అనంతరం ముస్లిం సోదరులందరికీ ఎమ్మెల్యే నాగేశ్వరరావు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈద్గా చుట్టూ ప్రహరీ నిర్మాణానికి 35 లక్షల రూపాయలు మంజూరు చేసామని, త్వరలో పనులు ప్రారంభం అవుతాయని చెప్పారు. అంత్యక్రియలకు ఇబ్బంది కలగకుండా, పట్టణంలోని అన్ని ఖబరస్థాన్ లను శుభ్రం చేయించినట్లు తెలిపారు. అలాగే పట్టణంలో షాదీఖానా నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నానని, ఇటీవల రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ ని కలిసి ఇదే విషయాన్ని ప్రస్తావించగా, ఆయన హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు. ముస్లింల అభివృద్ధి కోసం కట్టుబడి ఉన్నానని స్పష్టం చేసిన ఎమ్మెల్యే ముస్లిం కుటుంబాలలో అర్హులందరికీ సంక్షేమ పథకాల అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.చనిపోయిన వారి అంత్యక్రియల కోసం వాహనం సమకూర్చాలని ముస్లిం పెద్దలు విజ్ఞప్తి చేయగా త్వరలో అంతిమయాత్ర వాహనం కొనుగోలు చేసి అందుబాటులోకి తీసుకువస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈద్గా ఇమామ్ షేక్ ముజీబ్, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్ అహ్మద్ భాషా, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షుడు షేక్ మున్నా, 6వ వార్డు అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, షేక్ ఫిరోజ్, సయ్యద్ నజీర్, పఠాన్ షౌకత్, సయ్యద్ ముస్తాక్, సయ్యద్ ఆరిఫ్, కందుకూరు పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి నసీర్, కుద్దూస్, జహీర్, 7వ వార్డ్ అధ్యక్షుడు గౌస్ బాషా, సయ్యద్ జిలాని, ఖాదర్ వలీ, సయ్యద్ మసూద్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బెజవాడ ప్రసాద్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కదిరి పార్థసారథి

*క్రికెట్ మ్యాచ్‌లతో సందడిగా శీలంవారిపల్లి*

**సి ఎస్ పురం, పెన్ పవర్ మార్చి 21**

మండలంలోని శీలంవారిపల్లి గ్రామం క్రీడా సందడితో కళకళలాడింది. శ్రీరామనవమి, అంకాలమ్మ, పోలేరమ్మ గ్రామ దేవతల పండుగలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి 23వ ఆర్ సి సి క్రికెట్ టోర్నమెంట్ ను శనివారం కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ - కరస్పాండెంట్ కదిరి పార్థసారథి ప్రారంభించారు. ఈ సందర్భంగా కదిరి పార్థసారథి మాట్లాడుతూ, క్రీడలు ఐక్యతను పెంపొందించడంతోపాటు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని, వ్యక్తిత్వ వికాసానికి, క్రమశిక్షణకు, జట్టు భావనకు పునాది వేస్తాయని అన్నారు అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసే వేదికలుగా నిలుస్తాయని అన్నారు. గత 23 సంవత్సరాలుగా శీలంవారి పల్లి గ్రామంలో శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని నిరంతరంగా ఈ పోటీలు నిర్వహించడం గ్రామ ప్రజల క్రీడా అభిరుచికి నిదర్శనమని,క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించి, యువతను చెడు అలవాట్ల నుండి దూరంగా ఉంచుతాయని, జట్టు భావన, పరస్పర గౌరవం, సహకారం వంటి విలువలను క్రీడలు నేర్పిస్తాయని, ఇవే సమాజంలో ఐక్యతను బలోపేతం చేస్తాయని అన్నారు



టోర్నమెంట్ కు సహకరించిన ప్రథమ బహుమతి ప్రదాత కదిరి ప్రకాశరావు బ్రదర్స్ రూ.75,000/- లు మరియు షీల్డ్, ద్వితీయ బహుమతి మాజీ ఎంపీటీసీ మునగల వెంకటనారాయణ రెడ్డి మరియు మునగల ప్రవీణ్ కుమార్ రెడ్డి రూ.45,000/- లు మరియు షీల్డ్, తృతీయ బహుమతి కదిరి రత్నం కుమారుడు శివ రూ.25,000/- లు మరియు షీల్డ్, చతుర్ధ బహుమతి రావూరి నారయ్య జ్ఞాపకార్థం కుమారులు వెంకటేశ్వర్లు శ్రీనివాసులు రూ.15,116/- లు మరియు షీల్డ్ అలాగే అదనంగా పలువురు గ్రామస్తులు ప్రత్యేక బహుమతులు మరియు టోర్నమెంటుకు ఆకర్షణమైన బహుమతులను ఏర్పాటుచేసిన దాతలకు మరియు క్రీడా పోటీలకు సహకరించిన దాతలను అభినందించారు ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ షేక్ బుజ్జి, మాజీ ఎంపీటీసీలు మునగల వెంకటనారాయణ రెడ్డి,మూరం కాశిరెడ్డి, నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ఉప సర్పంచ్ తీకెనం బాబురావు, సంగిశెట్టి పీరయ్య నాయుడు, కొట్టే శ్రీను, కదిరి రత్నం, వెంకటేశ్వర్లు, ముడియాల గోపి, షేక్ నాయబ్ రసూల్, టి లక్ష్మీనారాయణ, షేక్ ఖాజావలి, మూరం మస్తాన్ రెడ్డి, అంజనాద్రి, కొట్టే సుభాష్, ఇరగని మాధవరావు, షేక్ సత్తార్, కొట్టే వెంకయ్య, పాశం సురేష్, దామోదర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడా అభిమానులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గలో సామూహిక ప్రార్థనలో ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 21**



గిద్దలూరు పట్టణంలోని నంద్యాల రోడ్డులోని ఈద్గాహ్ వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, సోదరులతో కలిసి గిద్ద లూరు జామియా మసీద్ మౌలానా అబ్దుల్ హక్ మత గురువు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ప్రత్యేక సామూహిక ప్రార్థనలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొ న్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలో పాల్గొని ఎమ్మెల్యే మాట్లా డుతూ ముందుగా అందరికీ రంజాన్ పండుగ శు భాకాంక్షలు తెలుపుతూ నెల రోజులుగా ఎంతో కష్టతరమైన ఉపవాస దీక్షలు పూర్తి చేసి ఈ రోజు పండుగ చేసుకునే ముస్లీంసోదరులు అందరితో కలిసి ప్రార్థనలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ కూటమి ప్రభుత్వం మన ఇమామ్ లకు ఎంతో మేలు చేసిందన్నారు , మక్కా వెళ్లే వారికి ప్రత్యేక ప్రయోజనాలను ఇవ్వనున్నారని ముస్లిం సోదరులు స్థానిక ఈద్గా ప్రాంతంలోని స్థలము పరిశు భ్రత, ప్రహరీ గోడలు గురించి సమస్యలు తెలుపగా ఎమ్మెల్యే స్పందించి తరువాతి రంజాన్ మాసంలోపు వెంటనే పరిష్కారం చేసి మీతో ప్రార్థనలో పాల్గొంటానని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య, మాజీ సర్పంచ్ దప్పిలి భాస్కర్ రెడ్డి, దప్పిలి కాసిరెడ్డి, సొసైటీ బ్యాంక్ చైర్మన్ దుత్తా బాల ఈశ్వరయ్య, పట్టణ అధ్యక్షుడు సయ్యద్ షహాన్ షా



వలి, పట్టణ నాయకులు, ముస్లిం మత పెద్దలు,తదితరులు ప్రత్యేక సామూహిక ప్రార్థనలో పాల్గొన్నారు.



# నెమలిగుండ్ల రంగస్వామి బ్రహ్మోత్సవములు కరపత్రం ఆవిష్కరణ

## ఎమ్మెల్యే ముత్తుముల

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 21**

రాచర్ల మండలం జె. పుల్లల చెరువుగ్రామ సమీపంలో నలమల్ల అతవిలో స్వయంగా వెలసిన శ్రీ నెమిలిగుండ్ల రంగనాయకస్వామి వారి బ్రహ్మోత్సవములు - 2026 ఏప్రిల్ 2,3,4,5 తేదీలలో జరుగుతున్న సందర్భంగా బ్రహ్మోత్సవములు - 2026 కరపత్రం న ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఆవిష్కరణ చేసినారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి, కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు ఎమ్మెల్యే ను, తనయుడు దివేశ్ రెడ్డి ని అధికారులను శాలువ, పూలమలతో ఘనంగా సన్మానించారు. అనంతరం రంగనాయక స్వామి వారి ఆలయ పరిసరాలు సందర్శించి కొన్ని వేల మంది భక్తులు స్వామి దర్శనం కోసం నలు మూలల నుండి వచ్చే ప్రజలకు ఏర్పాట్లు ఏ విధంగా ప్రజలకు సౌకర్యం గా ఉండేందుకు తగిన ఏర్పాట్లు అందించాలని ఆలయ అధికారులు , దేవస్థానం కమిటీ చైర్మన్, అభ్యలకు దిశా నిర్దేశం చేశారు అభయారణ్యం లో స్వయంగా తిరుగుతూ భక్తులకు వన్య ప్రాణుల వలన కానీ, మౌలిక సదుపాయాల లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి అని క్లుప్తంగా వివరించి తెలిపారు. కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణ అధికారి , దేవస్థానం కమిటీ సభ్యులు, అటవీశాఖ, పోలీస్ సిబ్బంది, మండల, గ్రామ నాయకులు, ప్రజలు తదితరులు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు



